


**దళిత సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి




### ప్రీ-ప్రైమరీ పేరుతో అంగన్‌వాడీ కేంద్రాల నుంచి

# చిన్నారులను దూరం చేయొద్దు

**ఎమ్మెల్సీకి ఎఐటియుసి అంగన్‌వాడీ టీచర్ల మెమోరాండం**

**శాసన మండలిలో సమస్యలను ప్రస్తావిస్తా: ఎమ్మెల్సీ సత్యం**



**ప్రజాపక్షం/నల్లగొండ** : ప్రీప్రైమరీ పాఠశాలల పేరుతో అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులను దూరం చేయడం సరికాదని ఎఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండలో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తమ సమస్యలపై మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీప్రైమరీ పాఠశాలల్లో నాలుగు సంవత్సరాలు దాటిన పిల్లలను మాత్రమే చేర్చాల్సి ఉండగా,రెండున్నర నుంచి నాలుగు సంవత్సరాల లోపు పిల్లలను కూడా చేర్చుకోవడం వల్ల అంగన్వాడీ కేంద్రాలు ఖాళీ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలుగు సంవత్సరాలు దాటిన పిల్లలను మాత్రమే ప్రీ ప్రైమరీలో చేర్చాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఐసిడిఎస్ పీడీతో మాట్లాడిన ఎమ్మెల్సీ**

ఈ అంశంపై ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఐసీడీఎస్ పీడీతో ఫోన్‌లో మాట్లాడారు. చిన్న పిల్లలను ఏ నిబంధనల ప్రకారం ప్రీప్రైమరీలో చేర్చుతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని పీడీకి సూచించారు.దీనికి స్పందించిన పీడీ నాలుగు సంవత్సరాలు దాటిన పిల్లలను మాత్రమే ప్రీ ప్రైమరీలో చేర్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే అంగన్వాడీ టీచర్లు,హెల్పర్ల సమస్యలను రాబోయే శాసన మండలి సమావేశాల్లో ప్రస్తావిస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా అంగన్వాడీ టీచర్లకు రూ.18 వేల వేతనం,సమ్మె కాలపు వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలు,అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు తదితర సమస్యలను కూడా శాసన మండలిలో ప్రస్తావిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఎఐటియుసి)జిల్లా ప్రధాన కార్యదర్శి యడమ సుమతమ్మ, జిల్లా నాయకులు ఎం. శాంతకుమారి,ఎన్. సరస్వతి,వి.కవిత,ఎ. నాగలక్ష్మి,పి.ప్రసన్నలత,జె.స్వరాజ్యం, ఎ.యాదమ్మ, ఎం. లక్ష్మి,ఎస్.భిక్షపమ్మ,బి.కవిత,జె.ధనమ్మ, జి. నిర్మల, కె.స్వప్న,బి.లలిత,ఎం.కవిత పాల్గొన్నారు.



## ప్రజావాణిలో 15 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రజలకు ఒక మంచి వేదిక అని ఆర్డీవో ఎస్. రమణారెడ్డి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీవో రమణారెడ్డి డివిజన్ పరిధిలోని వివిధ సమస్యలపై ప్రజల నుంచి 15 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో ఏ శాఖ పరిధిలోనైనా సమస్యలు ఉంటే ప్రజలు ప్రజావాణి ద్వారా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఆయా సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం వచ్చిన 15 ఫిర్యాదులలో మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్‌కు 6, డివిజనల్ పంచాయతీ ఆఫీస్‌కు 1, మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి 2, మాడుగులపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 1, నిడమనూరు తహసీల్దార్ కార్యాలయానికి 2, త్రిపురారం తహసీల్దార్ కార్యాలయానికి 1, వేములపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 1, దామరచర్ల తహసీల్దార్ కార్యాలయానికి 1, మిర్యాలగూడ మున్సిపాలిటీకి 1, ఆర్ అండ్ బి డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్‌ఓ కార్యాలయానికి 1 ఫిర్యాదు అందినట్లు విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్, తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఏడీఏ కే. జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ ఎమ్. శేషగిరిశర్మ, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ రాఘవరావు, నీటిపారుదల శాఖ డిప్యూటీ ఈఈలు ఎండి. అహ్మదుల్లా, జనార్ధన్, ఉద్యానవన శాఖ అధికారి నసీమా మెహ్రిన్, ఐసీడీఎస్ ఆఫీసర్ శాంతి, సూపర్‌వైజర్ కే. నాగమణి, మున్సిపల్ ఆర్వో కళ్యాణి, సబ్ ఇంజనీర్ నవీన్, హెచ్‌డబ్ల్యూఓ జానిమియా, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణకు జిల్లాలో విస్తృత ప్రచారం

**నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**




**ప్రజాపక్షం/నల్లగొండ** : హెచ్‌ఐవి ఎయిడ్స్ నివారణకు జిల్లాలో పెద్ద ఎత్తున విస్మృత ప్రచారం కల్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎయిడ్స్ నివారణ,నియంత్రణ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాపించేందుకు అవకాశాలున్న అన్నిచోట్ల కళాజాత బృంద్యాల ద్వారా ప్రజలకు ఈ నెల 12 నుండి 18 వరకు ప్రచారకార్యక్రమాలు నిర్వహిం చేందుకు షెడ్యూలు రూపొందించి హెచ్‌ఐవి ఎయిడ్స్ కేసులు ఎక్కువగా నమోదవుతున్న మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లలో స్థానిక మున్సిపల్ కమిషనర్ల సహకారంతో అవగాహన శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రైవేట్ ఆస్పత్రులు,డయాగ్నస్టిక్ కేంద్రాల నుండి హెచ్‌ఐవి ఎయిడ్స్ బారిన పడిన వారి వివరాలు సేకరించాలని,అవసరమైతే వారి నుండి ఎలాంటి ఎయిడ్స్ కేసులు తాము గుర్తించలేదని ధ్రువపత్రాలు సేకరించాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ జిల్లాలో 5176 హెచ్‌ఐవి ఎయిడ్స్ పాజిటివ్ కేసులు నమోదైనట్లు తెలిపారు. వీరందరికీ రెగ్యులర్ చికిత్స అందించడం జరుగుతున్నదని,2540 మంది ఆసరా పెన్షన్లు పొందుతున్నారని,3062 దరఖాస్తులను పెన్షన్ల కోసం ప్రతిపాదించినట్లు వెల్లడించారుస్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,డిసిహెచ్ ఎస్ డాక్టర్ మాతృ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రాం అధికారి,మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**ఎల్ నినో దృష్ట్యా వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి :**

ఎల్ నినో ప్రభావంతో రానున్న కాలంలో వరికి అవసరమైన వర్షాలు కురిసే అవకాశం లేదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ నుండి వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వరి కోసం ఎదురుచూస్తున్న రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని ఆదేశించారు.వరినారు వేసుకున్న రైతులు కూడా వరికి బదులు కూరగాయలు,కంది, మినుము, జొన్న వంటి పంటలు వేసుకోవాలని సూచించారు.వ్యవసాయ,ఉద్యాన అధికారులు గ్రామ గ్రామానికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు.ఇప్పటి వరకు పంటలు వేయని రైతులను గుర్తించి,వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించి లాభాలు వివరించాలని చెప్పారు.ఆగస్టు 10లోగా యూనిఫాం పంపిణీఅదేవిధంగా విద్యాశాఖ అధికారులు,ఏపిఎం లతో మాట్లాడుతూ 17 మండలాల్లో విద్యార్థుల యూనిఫాంలకు క్లాత్ వచ్చిందని,వెంటనే స్టిచ్చింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.ఆగస్టు 10లోగా అందరు విద్యార్థులకు యూనిఫాంలు అందేలా చూడాలన్నారు. క్లాత్ వచ్చిన చోటనే కుట్టించడంతో పాటు పాఠశాలల్లో ఆల్టరేషన్ కోసం ప్రత్యేక టైలర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి,డిఈఓ సుశీందర్ రావు, డిపిఓ వినోద్ కుమార్,ఉద్యాన శాఖ అధికారి శేఖర్ పాల్గొన్నారు.

# ఎపిఎం హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్?




15 మంది విద్యార్థులకు ఆస్పత్రికిలో సెలూన్స్

పాఠశాల నిర్లక్ష్యమే కారణమంటున్న తల్లిదండ్రుల ఆరోపణ

మాది ఎలాంటి బాధ్యత లేదు అంటున్న యాజమాన్యం




## షీటీమ్స్, సైబర్ మోసాలపై అవగాహన

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** యువత, విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సైబర్ మోసాలకు గురికావద్దని హెడ్ కానిస్టేబుల్ మురళి చారి అన్నారు. జిల్లా ఎస్పి కె.నర్సింహా అదేశాల మేరకు మండల ఎస్ఐ గోపాల్‌రెడ్డి సూచనలతో సోమవారం మండలంలోని జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలలో షీటీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమారాణి, మహిళ హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ, కానిస్టేబుళ్లు ఆనంద్, యాకుబ్, యల్లన్న, గోపయ్యాచారి, కృష్ణ, గురులింగం, సత్యం, నాగార్జున పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండ



**ప్రజాపక్షం/నడిగూడెం:** కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన గడ్డం భద్రయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా సోమవారం మండల కేంద్రానికి చెందిన గడ్డం భద్రయ్య కుటుంబానికి ఉత్తమ్ పద్మావతి యువ సేన అండగానిలిచి ఐదువేల రూపాయల నగదు, 25 కేజీల బియ్యం, టెంట్ సామానుకు అయ్యే ఖర్చులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మి నారాయణ, పల్లపు గోపాల్, భారీ వెంకన్న, విజయ్, సామద్, వంశీ, దినేష్, శ్రీరామ్, శ్రీకాంత్, స్వామి, కోటి, శ్రీను, వీరమ్మ, సాలె పెద్ద వెంకన్న పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాల విద్యార్థినికి బంగారు పతకం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినికి ఖమ్మంలో నిర్వహించిన నేషనల్ ఛాంపియన్‌షిఫ్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అభినందించారు. ఈ పోటీల్లో బిటెక్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం.అంజలిని ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్లపల్లి గాంధీ, ఎలక్ట్రికల్ విభాధిపతి డాక్టర్ శివాజీ, విభాగాధిపతులు, అధ్యాపకులు, కరాటే శిక్షకులు మాదవిలత పాల్గొన్నారు.



## పోలీస్ గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను స్వీకరణ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డేలో జిల్లా ఎస్పి కె. నరసింహ జిల్లా వ్యాప్తంగా వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులు సమర్పించిన ప్రతి వినతిని స్వయంగా పరిశీలించి వారి సమస్యలను విని సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం జిల్లా పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా స్వాగతించి వారి సమస్యలను సానుభూతితో విని సేవాభావంతో స్పందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించి బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీస్ శాఖను ఆశ్రయించాలని, జిల్లా పోలీస్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు.

## అన్నింటా ఆదర్శం కవిరిరాల మోడల్ స్కూల్

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాల పేరుకు తగ్గట్టుగా ఆదర్శ పాఠశాల పనితీరు చూపించారు. ఫలితాల్లో స్థిరత్వం, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి సహకారంతో కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి విద్యార్థులను కేవలం పాఠశాలకే పరిమితం కాకుండా ప్రకృతి పాఠాలు, జీవిత సత్యాలు, సాంకేతికత జోడించి పిల్లల్లో ఆలోచన శక్తిని పెంపొందిస్తుందన్నారు. ఈ తరగతి గదంటే అందరూ భాగా చదివే పిల్లల కాకుండా కొంతమంది తక్కువ చదివే పిల్లలు కూడా ఉంటారని, వాళ్ల అభిరుచులను గుర్తించి అందులో రాణించేలా అధ్యాపకులు బోధన కార్యక్రమాలను చేపడుతున్నారు. కళాశాల పరంగా సీనియర్ ఎంపిసి



974, బైపిసి 936, సిఈసి768 మంచి మార్కులుసాధించి మండల స్థాయిలో కళాశాలకు మంచిపేరు వచ్చిందని తెలిపారు. ఇంటర్ మొదటిసంవత్సరం విద్యార్థులు ఎంపిసి 452, బైపిసి 424, సిఈసి 474 మంచి మార్కులు సాధించి ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ఆదర్శ కళాశాల విద్యార్థులు రాణించారని అన్నారు.

## ఆర్‌కే స్టోన్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీకి అనుమతులు రద్దు చెయ్యాలి



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి మండలం, గౌస్నగర్, తుక్కాపురం గ్రామాల పరిధిలోని సర్వే నెం.119, 139లోని సుమారు 15 హెక్టార్లలోని ప్రభుత్వ భూమిలో M/s. ఆర్‌కే స్టోన్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీకి ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా రద్దు చేయాలని గౌస్ నగర్, తుక్కాపురం గ్రామస్తుల క్రషర్ వ్యతిరేక కమిటీ జేఏసీ కన్వీనర్ పుట్ట విరేష్ యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, గౌస్‌నగర్, తుక్కాపురం గ్రామాల్లోని సర్వే నెంబదుల 119 & 139 సుమారుగా విస్తీర్ణం 15 హెక్టార్లలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా M/s. R.K.స్టోన్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీకి తమర కార్యాలయం నుండి ఇచ్చి కంపెనికి అనుమతులు ఇచ్చారు. ఇట్టి కంపెనీ వల్ల భవిష్యత్తులో వాతావరణ కాలుష్యం, శబ్దకాలుష్యం, ప్రజల ఆరారోగ్య సమస్యలు వస్తాయి. కావున మాడుండు దయతలచి యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, గౌస్నగర్, తుక్కాపురం గ్రామాల పరిధిలోని సర్వే నెం.119, 139లోని సుమారు 15 హెక్టార్లలోని ప్రభుత్వ భూమిలో M/s. ఆర్‌కే స్టోన్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీకి ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా రద్దు చేసి, గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడువారవుతారని తమదిని కోరారు. ఇట్టి స్టోన్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీకి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు, భవిష్యత్తులో మరియు చుక్కాపురం, గౌస్నగర్, ఎర్రంబెల్లి మరియు నమాత్పల్లి ఈ 4 గ్రామాల ప్రజలు నారగుట్ట పరికక్షణ కోరుచు ఏకగ్రీవంగా తీర్మాణించినారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ పాక వెంకటేష్ యాదవ్, నామత్ పెల్లి సర్పంచ్ అధికం అరుణ లక్ష్మి నారాయణ గౌడ్, నల్లమాస సత్యనారాయణ గౌడ్, జనగాం సత్తయ్య, రత్నపురం శ్రీను, నల్లమస కుమార్ గౌడ్, ఏడు మేకల మహేష్ యాదవ్, జక్కిడి శేఖర్ రెడ్డి, పెద్దిటి కొండల్ రెడ్డి, ఎలిమినేటి భీమ్ రెడ్డి, రాసాల మల్లయ్య పాల్గొన్నారు.

## గ్రంథాలయ పనివేళలు పొడిగించండి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం కష్టపడి చదువుతున్న నిరుద్యోగ యువత కోసం హుజూర్‌నగర్ ప్రభుత్వ గ్రంథాలయ పని వేళలను ఉదయం ఆరుగంటల నుండి రాత్రి పది గంటల వరకు పొడిగించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జనిగ సందీప్‌కోరారు. సోమవారం పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్‌వి నాయకులు హుజూర్‌నగర్ పట్టణ ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. గ్రంథాలయాన్ని మూసివేయకుండా నిరంతరాయంగా అందుబాటులో ఉంచా



లని, తద్వారా తమ భవిష్యత్‌కు బాటలు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాజేష్, జయ నర్సింహా, వినోద్, మనోజ్, నాగరాజు, నర్సింహ, సాయి చరణ్, శంకర్ పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు పెనుముప్పు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని బ్రహ్మకుమారీస్ సబ్ జోన్ ఆధ్వర్యంలో సోమవారం నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ స్పందన్ కార్యక్రమంలో భాగంగా 10 కోట్ల డ్రగ్‌ఫ్రీ ప్రతిజ్ఞ మెగా క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లటూరు దేవాలయం నూతన ఇఒగా కె.కొండారెడ్డి బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** వెల్లటూరులోని శివాలయం నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కె.కొండారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఈవో సత్యనారాయణ బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొండారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలోని స్వామి వారిని ఆదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం పరిపాలన భవనంలో ఈవోగా తన బాధ్యతలను చేపట్టారు. దేవస్థాన సాంప్రదాయం ప్రకారం బాధ్యతలు స్వీకరించిన కొండారెడ్డికి ఆలయ అర్చకులు కృష్ణప్రసాద్ వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో వెల్లటూరు సర్పంచ్ భవాని సత్యనారాయణ ఈవో కొండారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధుల నుంచి తొలగించడం హేయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నర్సింగ్ ఆఫీసర్ రజిని, జమునను రాష్ట్ర ప్రభుత్వం శస్త్ర చికిత్స చేసే విభాగంలో ఇన్ఫెక్షన్ వచ్చిందనే నెపంతో డ్యూటీలో ఉన్న నర్సింగ్ ఆఫీసర్‌ను విధుల నుంచి తొలగించడం హేయమైన చర్య అని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండల్, నాగరాజులు అన్నారు. సోమవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ఫెక్షన్ రావటానికి కారణం ఒక నర్సింగ్ ఆఫీసర్స్ కాదు అనేక కారణాలు ఉంటాయని అలాంటప్పుడు ఒక్క నరసింగ్ ఆఫీసర్స్‌ని బాధ్యులను చేసి సస్పెండ్ చేసి వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఆరోగ్య తెలంగాణ కోసం నర్సింగ్ ఆఫీసర్స్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, జగన్, రాజీవ్, నాగలక్ష్మి , ఆరోగ్య మేరి, నీరజ, జమున పాల్గొన్నారు.



## కొలువుల కలలకు ఉద్దీపన ఉచిత కోచింగ్

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ సహా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం నకిరేకల్‌లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉద్దీపన ఎడ్యుకేషనల్ సొసైటీ కోఆర్డినేటర్ చెరుకు సతీష్ తెలిపారు.ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ ఆర్‌సీ రెడ్డి కోచింగ్ సెంటర్ సహకారంతో సీనియర్ ఫ్యాకల్టీ ద్వారా తరగతులు, నాణ్యమైన స్టడీ మెటీరియల్, ప్రాక్టీస్ టెస్టులు అందించనున్నట్లు తెలిపారు.శిక్షణకు ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.త్వరలో తరగతులు ప్రారంభం కానున్నాయని, వివరాలకు 8639 702459నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట షీ టీమ్ ఎస్ఐ జి. నీలిమ సూచించారు. సోమవారం సూర్యాపేట షీ టీమ్, బరోసా సెంటర్, పోలీసుల ఆధ్వర్యంలో ఇమాంపేట కెజిబివి పాఠశాలలో 'పోలీస్ అక్క'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు, మహిళల భద్రత కోసం తెలంగాణ పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా వేధింపులు ఎదురైతే వెంటనే 100, 112, సూర్యాపేట షీ టీమ్ వాట్సప్ నెంబర్ 87126860 56, పోలీసులను ఎలా ఆశ్రయించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి నారాయణమ్మ, దాసరి యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రూ.47 లక్షలతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి

**ప్రజాపక్షం/నందికొండ:** సాగర్ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల రాకపోకలకు భద్రత కల్పించే ఉద్దేశంతో పాఠశాల ఎదుట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా నందికొండ పురపాలక సంఘం వైస్ చైర్మన్ రాజా ప్రసాద్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు ప్రతిరోజూ రద్దీగా ఉండే ప్రధాన రహదారిని దాటాల్సి వస్తోందని, గతంలో ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన చొరవతో ఎంపీ నిధుల నుంచి రూ.47 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. స్థల పరిశీలనలో పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్,స్థానిక ప్రజాప్రతినిధులు సుమన్, బిన్నీ,నాగరాజు,చందు పాల్గొన్నారు.



## మానవత్వానికి నిలువెత్తు నివాళి

### అవయవదాతల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఘన సన్మానం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని,అవయవదానం పట్ల సమాజంలో మరింత అవగాహన కల్పించి, మరణానంతరం కూడా అనేక మంది జీవితాలకు వెలుగునిచ్చిన అవయవదాతల కుటుంబాలను గౌరవించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్,లయన్స్ క్లబ్ నల్గొండ ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ కార్యాలయంలో హృద్యమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ముందుగా అవయవదాన ప్రతిజ్ఞ పత్రంపై సంతకం చేసి, అవయవదానం పట్ల తన సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈ జిల్లా గవర్నర్ కేవి ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్ ఎర్రమాద,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ వి కుమార్,ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి,కోఆర్డినేటర్‌లు చిరునోముల చంద్రశేఖర్, సరిత పాల్గొన్నారు.

## ఎఫ్‌టిఎస్ ఉద్యోగుల సేవలను పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర రెవెన్యూ శాఖలో భూసంబంధిత సేవల నిర్వహణలో ఎఫ్‌టిఎస్ ద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా కోఆర్డినేటర్ జానీ పాషా పేర్కొన్నారు.తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి నుండి భూభారతి వరకు ప్రభుత్వ లక్ష్యాల అమలులో నిరంతరం సేవలందిస్తూ, రైతుల,ప్రజలకు భూ రికార్డుల నిర్వహణ, సాంకేతిక సహాయం, ఫీల్డ్ స్థాయి సేవలలో విశేషంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే 2026/27 ఆర్థిక సంవత్సరానికి ఎఫ్‌టిఎస్ ఉద్యోగుల సేవలను పునరుద్ధరించి ప్రస్తుతం విధుల్లో ఉన్న 636 మంది ఉద్యోగుల సేవలను యథాతథంగా కొనసాగించాలని కోరారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న 15 నెలల వేతనాలను తక్షణమే విడుదల చేసి ఐఎఫ్ ఎంఐఎస్ పోర్టల్‌లో ఎఫ్‌టిఎస్ ఉద్యోగుల వివరాలను నమోదు చేసి ప్రతి నెలా సమయానికి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా ట్రెజరర్ నాగరాజు,నదీమ్, అశోక్,నరేష్, హర్ష, బాలాజీ, బాలు,సతీష్అ,వినాష్,ముబీన్ శంకర్ పాల్గొన్నారు.

## చెరువు భూమి కబ్జాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని తాళ్లగడ్డ సర్వే నంబర్ 118లో ఉన్న పందిళ్లపల్లి పెద్ద చెరువు భూమిని కబ్జా చేసి వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లుగా విక్రయించారని ఆరోపిస్తూ బాధితులు ఆరోపించారు. సోమవారం వారు సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూనల కృష్ణ, చేకూరి సూర్యనారాయణ రెవెన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారులతో కుమ్మక్కై చెరువుకు చెందిన దాదాపు 10 ఎకరాల భూమిని ఆక్రమించారని ఆరోపించారు. ఆ భూమిని ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 66గా నమోదు చేసి వెంచర్ ఏర్పాటు చేసి సుమారు 105 ప్లాట్లను విక్రయించారని తెలిపారు. చెరువు భూమి ఆక్రమణ కారణంగా వర్షాకాలంలో నీరు తమ ఇళ్లలోకి, పొలాల్లోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పట్టా భూమి అని నమ్మి పలువురు అమాయకులు ప్లాట్లు కొనుగోలు చేసి ఇప్పుడు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విజయ్, సతీష్ రెడ్డి, షైక్ ఇమాముద్దీన్, సంతోష్ యాదవ్, నరేష్ కుమార్ పాల్గొన్నారు.



## టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బెల్లి యాదయ్య



**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ కళాశాలల గజిటెడ్ అధ్యాపకుల సంఘం (టీజీసీజీటీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ బెల్లి యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ అతిథి గృహంలో జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో ఆయన ఎంపికయ్యారు. కవిగా,విద్యావేత్తగా,సామాజిక ఉద్యమకారుడిగా అందించిన సేవలకు గుర్తింపుగానే ఈ బాధ్యతలు దక్కాయని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. నాగు తెలిపారు. నకిరేకల్‌లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా వృత్తిని ప్రారంభించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి,ప్రస్తుతం అదే ప్రాంతంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తూ రాష్ట్రస్థాయి బాధ్యతలు చేపట్టడం గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.టీజీసీజీటీఏ జిల్లా అధ్యక్షుడు కె. ప్రవీణ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బెల్లి యాదయ్య రచించిన నేను గొర్రెల్ని కాస్తుంటాను కవితా సంపుటిని కాకతీయ విశ్వవిద్యాలయం పీజీ తెలుగు పాఠ్యాంశంగా చేర్చడం,ఆయన జీవితంరచనలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పరిశోధనాంశంగా ఎంపిక చేయడం విశేషమని పేర్కొన్నారు.స్టాఫ్ క్లబ్ కార్యదర్శి జి.శ్రీనివాస్ సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు హరిత, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ శంకర్,నర్సింహాచారి,ఉపేందర్,రవీందర్,ఉదయ్‌కుమార్,సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న,సుదర్శన్, వెంకట్‌రెడ్డి, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు కామర్స్ డే వేడుకలు నిర్వహించారు.

## సిల్వర్ మెడల్ సాధించిన రామ్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైదరాబాద్‌లో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ సెకండ్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన లోటస్ హై స్కూల్ 10వ తరగతి విద్యార్థి అన్నభీమోజు రామ్ అండర్14 కటా విభాగంలో ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించాడు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మిర్యాలగూడ విద్యార్థులు రాణించడం జిల్లాకు గర్వకారణమని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా చోటు ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా మాస్టర్ బాండవత్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చేలా నిరంతరం శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. సిల్వర్ మెడల్ సాధించిన అన్నభీమోజు రామ్‌ను లోటస్ విద్యాసంస్థల చైర్మన్ వరప్రసాద్, కోచ్ బాండవత్ రామకృష్ణ అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నేడు ఎన్‌జి కళాశాలలో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ స్పందన్ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ లో భాగంగా నేడు వ్యసన విముక్తి మహా ఉద్యమ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎన్‌జి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు.సోమవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యసన విముక్తి మహా ఉద్యమ ప్రతిజ్ఞ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తో పాటు లయన్ రామ్మోహన్ జిల్లా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బాధ్యులు బ్రహ్మకుమారీ ధనలక్ష్మి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థులు, పట్టణ యువకులు పాల్గొని విజవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎంఆర్‌పిఎస్‌ని బలోపేతం చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మత దురంహకారం కుల వివక్షత సాఘీక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఎంఆర్‌పిఎస్ బలోపేతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా మాజీ అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు.సోమవారం పట్టణంలోని పిఆర్‌టి యు భవన్‌లో మండల ఇన్చార్జ్ బొజ్జ దేవయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి అనుబంధ సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం నల్లగొండ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తీగల ఇంద్ర కుమార్,మంద సైదులు మాదిగ, బీపంగి చంటి, దీపంగి సైదులు, బీపంగి పెద్దలు యాదయ్య, దాసరి సత్తయ్య,పాలడుగు శ్రీను,మామిడి కృష్ణ,బకరం జగన్, పులిగిల్ల కృష్ణ,విసరం శ్రవణ్,ఈసరం కృష్ణ దున్న పవన్, నాగరాజు, చింత రాములు, సర్పంచ్ సైదులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సురక్షితం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** సర్వేల్ గురుకుల పాఠశాల నుండి కనిపించకుండా పోయిన విద్యార్థులను పోలీసులు వెంటనే రంగంలోకి దిగి గాలింపు చర్యలుచేపట్టారు. విద్యార్థులు పాఠశాల నుంచి బయటకు వెళ్లినట్టు సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించారు. పలువురుని విచారించి సీసీ కెమెరాల ఆధారాలను పరిశీలించిన అనంతరం తిరుపతిలో సురక్షితంగా ఉన్నట్లు స్థానిక ఎస్సై సీతా పాండు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై నిరంతరం పర్యవేక్షణతో పాటు వారికి ధైర్యం కల్పించాలని కోరారు.

## ఎంజియు పిహెచ్‌డి నోటిఫికేషన్ విడుదల

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో 2024/25,2025/26 విద్య సంవత్సరానికి సంబంధించిన పీహెచ్డీ నోటిఫికేషన్ ను సోమవారం డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, డైరెక్టర్ విడుదల చేశారు.కామర్స్‌లో 1, ఇంజినీరింగ్ టెక్నాలజీలో 13, బిజినెస్ మేనేజ్మెంట్ లో 18, బయో కెమిస్ట్రీలో 5, కెమిస్ట్రీలో 31,మ్యాథమెటిక్స్‌లో 8, ఎకనామిక్స్ లో 6,ఇంగ్లీష్‌లో 2 ఖాళీలకు గాను కేటగిరి 1, కేటగిరి 2 లో భర్తీ చేయనున్నారు. పూర్తి వివరాలకై ఎంజియు వెబ్ సైట్ ను సందర్శించాలని ఆయన తెలిపారు.

## నందికొండ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు



**ప్రజాపక్షం/నందికొండ:** ప్రస్తుతం నందికొండ మున్సిపాలిటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సీహెచ్. సైదులు బదిలీ కావడంతో,ఆయన స్థానంలో ఎస్. కొటేశ్వర్ రావు నూతన మున్సిపల్ కమిషనర్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు,సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి స్వాగతం పలికారు.పట్టణ అభివృద్ధి, పారిశుద్ధం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని నూతన కమిషనర్ కొటేశ్వర్ రావు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ సైతం దేశభక్తిలో అంతర్భాగమే



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పర్యావరణ పరిరక్షణలో ఎన్సిసి క్యాడెట్లు ముందు ఉండాలని 33వ బెటాలియన్ కల్నల్ శశిధర్ రావు సూచించారు. నల్లగొండ పరిధిలోని మహాత్మ గాంధీ యూనివర్సిటీలో సోమవారం ఎన్‌సిసి ఆధ్వర్యంలో జరిగిన హరితహారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంఘీభావం నుండి కార్యాచరణ వైపు ఎన్‌సిసి అడుగులుపడాలని పర్యావరణ పరిరక్షణ సైతం దేశభక్తులు అంతర్భాగమైన కార్యక్రమంగా అభివర్ణించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరీష్ కుమార్,సుబేదార్ మేజర్ మాధవ రావు సుబేదార్ మల్లయ్య,ఎంజియు ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ మచ్చేందర్,అధ్యాపకులు డాక్టర్ విజయ్ కుమార్,క్యాడెట్లు పాల్గొన్నారు.

## ఉప్పునూతల వర్ధంతి

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ వద్ద మాజీ మంత్రి రామన్నపేట మాజీ శాసనసభ్యులు ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.

## రుద్రమదేవి విగ్రహం,మరణ శాసనాన్ని పరిశీలించిన ఎస్‌బీఐ బృందం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని చందుపట్లలోని కాకతీయ వీరనారి రాణి రుద్రమదేవి విగ్రహం,చారిత్రక మరణ శాసనాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. విగ్రహ ప్రాంగణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన అధికారులు, త్వరలో సమగ్ర ప్రణాళిక రూపొందించి పనులు చేపడతామని తెలిపారు.వివేకానంద యోజన మండలి సభ్యులు గత జనవరిలో సమర్పించిన వినతిపత్రానికి స్పందించిన ఎస్‌బీఐ యాజమాన్యం ఈ పర్యటన చేపట్టింది.ఈ సందర్భంగా అధికారులు రుద్రమదేవి విగ్రహంతో పాటు చారిత్రక ప్రాధాన్యం కలిగిన మరణ శాసనాన్ని పరిశీలించి,వాటి విశిష్టతను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విగ్రహ ప్రాంగణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. చందుపట్ల గ్రామ చారిత్రక వారసత్వ పరిరక్షణకు ఎస్‌బీఐ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీర్ శివం కంబోజ్, డిప్యూటీ మేనేజర్ ఆళ్ల కృష్ణారావు,సీనియర్ అసోసియేట్ గోశిక సాయికుమార్, గ్రామసర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి,వివేకానంద యోజన మండలి అధ్యక్షుడు కొండ కోటేష్,మాజీ ఉపసర్పంచ్ మంగినేపల్లి సాయికుమార్,నేలపట్ల శంకర్ పాల్గొన్నారు.

## అవయవదానంపై అవగాహన ర్యాలీ



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం లైన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ జమున మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన పెంపొందించుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షుడు గుడిపాటి శివప్రసాద్,కార్యదర్శి మంగదుడ్ల శ్రీనివాస్, ట్రెజరర్ కల్లూరి వెంకటేశ్వర్లు,క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యక్షుడు బసవోజు వినోద్ కుమార్, జాయింట్ సెక్రటరీ పోగుల రాములు, రాపోలు వెంకటేశ్వర్లు,ఆర్ఎంపీ వైద్యులు చిత్రం నరసింహ పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం/నకిరేకల్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా,కార్మిక,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితోనే ప్రస్తుతం ప్రజా సమస్యలపై జైల్ భరో కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,పెంజర్ల సైదులు,బొజ్జ చిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, రాచకొండ వెంకటేశ్వర్లు,చింతపల్లి బయ్యన్న,గంజి మురళి,జిట్ట సరోజ,చెలకాని మల్లయ్య పాల్గొన్నారు.

## సర్పంచ్ మాట భేఖాతర్ చేస్తున్న కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని ఉర్లుగొండ గ్రామ పంచాయితీ కార్యదర్శి విధులు నిర్వహించడం జరుగుతున్నప్పటికి గ్రామ పరిపాలనపై విధులు చక్కబెట్టాల్సిన కార్యదర్శి సర్పంచ్‌తో సమన్వయం లేకుండా తన స్వంత నిర్ణయాలు చేస్తున్నాడని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులు రోజువారిగా గ్రామంలో చేయవల్సిన ప్రతి పనిని నలుగురు పంచుకొని చేయవల్సి ఉన్నప్పటికి ముగ్గురిపైన భారం పడుతుందన్నారు. ఈ విషయమై వారు తనకు తమ ఆవేదనను తెలుపగా ఇదే విషయమై కార్యదర్శిని వివరణ కోరగా ఒక వ్యక్తి ఎప్పుడు నాకు సహకారంగా పనిచేయాలంటూ తనతో ఘర్షణ పడినట్లు వివరించారు.

## భూభారతి ఆపరేటర్లను విధుల్లోకి తీసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** విధుల నుండి తొలగించిన ధరణి, భూభారతి ఆపరేటర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2018 నుండి రెవెన్యూ శాఖలో ధరణి, భూభారతి పనులతో పాటు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విధుల్లో కీలకంగా పనిచేశామన్నారు. ఓవర్ టైం చేసి కూడా సేవలు అందించామని, గత 15 నెలలుగా జీతాలు రాకపోయినా ప్రశ్నించకుండా నిస్వార్థంగా సేవలు చేశామని వాపోయారు. అయినా ప్రభుత్వం తమ సేవలను గుర్తించకుండా తమను విధుల నుండి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అంశాన్ని మానవతా కోణంలో పునరాలోచించి తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 23 మండలాల ఆపరేటర్లు పాల్గొన్నారు.



## ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఎన్నిక సమావేశాన్ని జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** ఈనెల 6న తిరుమలగిరి మండల కేంద్రంలో జరగబోవు ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఎన్నిక సమావేశాన్ని అన్ని గ్రామాల నుండి మాదిగ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల ఇంచార్జ్ కొమిరె స్వామి మాదిగ,ఏర్పుల వెంకటయ్య మాదిగలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం తాజా మాజీ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ,ఎంఎస్‌పి జిల్లా నాయకులు పోలేని యాదయ్య మాదిగ,మండల సీనియర్ నాయకులు ఇరిగి రామయ్య మాదిగ, సర్పంచ్ సలహాదారుడు పగడాల సైదులు యాదవ్,సొసైటీ చైర్మన్ పిట్టల కృష్ణ,అనుముల అంజయ్య,అంజి,రహీం,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి అధికారులు గైర్హాజరైతే చర్యలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో జరిగే గ్రామసభలకు వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని నకిరేకల్ ఎంపీడీవో జీ బ్రహ్మచారి హెచ్చరించారు.సోమవారం మండలంలోని వల్లభాపురం గ్రామంలో సర్పంచ్ మోర్స్ శ్రీనివాస్ అధ్యక్షతన జలసిరి గ్రామసభ జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా జరిగే గ్రామసభల్లో అన్ని శాఖల అధికారులు తప్పక పాల్గొనాలని సూచించారు.ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న గ్రామసభల్లో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివో ఏలు మాత్రమేహాజరవుతున్నారని, మిగతా శాఖల అధికారులు గైర్హాజరవుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో గ్రామపంచాయతీ పాలకవర్గం,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులకు సర్కారు భరోసా

**ప్రజాపక్షం/నకిరేకల్:** మత్స్యకారుల సంక్షేమం,అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు (చీఫ్ ప్రమోటర్) కనుక వెంకట్ నారాయణ ముదిరాజ్ తెలిపారు.2025/26 ఆర్థిక సంవత్సరానికి చేప పిల్లల పంపిణీ కోసం రూ.116 కోట్లు కేటాయించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గత ఏడాదితో పోలిస్తే రూ.23 కోట్లు అదనంగా కేటాయించడం మత్స్యకారుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.ఈ నిధులు ప్రభుత్వం చొరవతోనే కేటాయించబడినవని, ఏ వ్యక్తి లేదా సంస్థ పోరాట ఫలితంగా వచ్చినవి కావని, తప్పుడు ప్రచారం చేయొద్దని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్,సాదుల నరసయ్య,మెరుగు వెంకన్న,సూర శంకర్, మాదాసు చంద్రశేఖర్,సింగం లక్ష్మీ వెంకటయ్య, సైదులు పాల్గొన్నారు.

## అసత్యప్రచారాలు మానుకోవాలి



**ప్రజాపక్షం/నడిగూడెం:** మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లను విమర్శిస్తే సహించేది లేదని కోదాడ మార్కెట్ కమిటి చైర్మన్ ఏపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం మండలంలోని కరివిరాల గ్రామంలోని మోడల్ స్కూల్‌ను మండల పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతితో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు, మధ్యాహ్న భోజన నిర్వహణకు మెస్ చార్జీలు పెంచి, మెను ప్రకారం చక్కటి నాణ్యమైన భోజనం అందిస్తుంటే మాజీ ఎమ్మెల్యే మ్యాహ్న భోజనంపై అసత్యప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం నీలిమాగాంధీ, దున్న శ్రీనివాస్, వేల్పుల సోమయ్య, అట్లూరి పుష్ప, నాగేందర్‌రెడ్డి, గుండు శ్రీను, పందిరి వెంకటరెడ్డి, బడేటి వెంకటేశ్వర్లు, దేవబత్తిని రమేష్, కాసాని శివ, బాణాల నాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సరోజనమ్మ దశదిన కర్మ

**ప్రజాపక్షం/దేవరకొండ;** మండల పరిధిలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన పిన్నపురెడ్డి రాజవర్ధన్‌రెడ్డి నానమ్మ పిన్నపురెడ్డి సరోజనమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని సరోజనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలి పారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు, గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎంజీ ఎలక్ట్రికల్ స్కూటీ షాప్ ప్రారంభం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలో నూత నంగా ఏర్పాటు చేసిన ఎంజీ ఎలక్ట్రికల్ స్కూటీ షాపును సోమవారం దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు. ఈసందర్బంగా షాపు యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి వ్యాపారం విజ యవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచ్ హరికృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్‌పటేల్, రాములు, హరిదాస్, ఆఫ్రోజ్, అంజి, శ్రీనివాస్, యాజ మాన్యం లక్ష్మణ్, సాగర్ నాయకులు పాల్గొన్నారు.

## గోపి మృతి బాధాకరం



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మ తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమావత్ గోపి అకాల మరణం బాధాకరం అని దేవర కొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గోపి మరణ వార్త తెలుసుకున్న ఎంఎల్‌ఏ సోమవారం దేవర కొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గోపి పార్థివ దేహా నికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కు టుం బాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## హెల్మెట్ ధరించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు జిల్లా పరిధిలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, అలా గే వెనక కూర్చునే ప్రయాణికులు తప్పనిసరిగా బీఐఎస్ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో మర ణాలు, తీవ్రమైన తలకు గాయాలను తగ్గించేందుకు సోమవారం నల్లగొండలో ప్రత్యేక అవగాహన కార్యక్ర మాన్ని చేపట్టారు.ఈ సందర్బంగా ట్రాఫిక్ సిఐ మాట్లా డుతూ ప్రమాణాలకు అనుగుణమైన బీఐఎస్ సర్టిఫైడ్ హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు తీవ్ర గాయాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు.



## ఎస్‌టియుటిఎస్ టెట్ మెటీరియల్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** స్టేట్ టీచర్స్ యూని యన్ తెలంగాణ స్టేట్ (ఎస్‌టీయూటీఎస్) ఆధ్వ ర్యంలో రూపొందించిన టెట్ అధ్యయన మెటీరియ ల్‌ను జిల్లా విద్యాధికారి పి.శశిధర్ రావు ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టీయూటీఎస్ రూపొందించిన టెట్ అధ్యయన మెటీ రియల్ ఉపాధ్యాయులకు,టెట్ పరీక్షలకు సిద్ధమవు తున్న అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ మెటీరియల్‌ను సమర్థవం తంగా వినియోగించుకుని పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిం చారు.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో టెట్‌కు హాజ రయ్యే ఉపాధ్యాయుల అవసరాలను దృష్టిలో ఉంచు కుని నాణ్యమైన అధ్యయన మెటీరియల్‌ను సిద్ధం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యా ప్రమాణాల పెంపునకు, ఉపాధ్యాయుల వృత్తిపర మైన నైపుణ్యాల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు.ఈ సందర్భంగా ఎస్‌టీ యూటీఎస్ రాష్ట్ర,జిల్లా నాయకత్వాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ జాతీయ మండలి సభ్యులు కొనకంచి వీర రాఘవులు, ఎస్‌టీయూటీ ఎస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి రమేష్,వేములపల్లి ఎంఈఓ లక్ష్మణ్ నాయక్తో పాటు ఉపాధ్యాయ సంఘ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖుదాబక్షపల్లి గ్రామంలో విఒ భవన నిర్మాణ స్థలంపై విచారణ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని ఖుదాబక్ష్ పల్లి గ్రామంలో ప్రతిపాదిత విలేజ్ ఆర్గనైజేషన్ (వి.ఓ.) భవన నిర్మాణానికి సంబంధించిన వివాదం పై సోమవారం ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ వివేక్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)తరుణ్ చక్రవర్తి గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వ హించారు.గ్రామ కంఠం పరిధిలోని ప్రభుత్వ స్థలంలో విఓ భవన నిర్మాణానికి సంబంధించిన అంశంపై అధికారులు ప్రత్యక్షంగా స్థలాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా స్థల ధృవీకరణ పత్రం ఫోర్జరీ జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై సంబంధిత రికార్డు లను పరిశీలించి,స్థానిక ప్రజలు, గ్రామ ప్రతిని ధులు,అధికారుల నుంచి వివరాలు సేకరించారు. భవన నిర్మాణానికి సంబంధించిన పరిస్థితులను సమ గ్రంగా పరిశీలించి, వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు.పరిశీలన అనంతరం ఈ వ్యవహా రంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషన్ ఎస్ఐకి అధికారులు తగిన ఆదేశాలు జారీ చేశారు. విచార ణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన అనంతరం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచిం చినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి పందుల జయలక్ష్మి,ఎంపీడీఓ,ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉరివేసుకున్న వ్యక్తి ప్రాణాలను కాపాడిన చండూరు పోలీస్ హెడ్ కానిస్టేబుల్

**ప్రజాపక్షం/చండూరు :** చండూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీనివాస్,విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి ప్రదర్శించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడారు.ఆదివారం రాత్రి ఉడ తలపల్లి గ్రామంలో భార్యాభర్తల మధ్య గొడవ జరు గుతోందని డయల్100 ద్వారా సమాచారం అంద డంతో,విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీనివాస్ వెంటనే స్పందించి కేవలం 5 నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు.అక్కడికి వెళ్లి పరిశీ లించగా,ఓవ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గుర్తించారు.పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంటనే సమయస్ఫూ ర్తితో ఇంటి ప్రధాన ద్వారం (మెయిన్ డోర్)ను పగు లగొట్టి లోపలికి ప్రవేశించి, ఉరిని తొలగించి బాధితు డికి తక్షణ ప్రాథమిక సహాయం సిపిఆర్ అందిం చారు.అనంతరం అతడిని చికిత్స నిమిత్తం ఆసుప త్రికి తరలించి ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించారు.హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీని వాస్ చూపిన అప్రమత్తత,ధైర్యసాహసాలు, సమయా నుకూల స్పందనను స్థానిక ప్రజలు,ఉన్నతాధికా రులు అభినందించారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీ సులు వేగంగా స్పందిస్తూ ప్రజల ప్రాణ రక్షణకు ఎల్ల ప్పుడూ కట్టుబడి ఉంటారని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## సిరిపురం గ్రామానికి పెద్ద కాపర్తి , వెలిమినేడు నుండి బీటీ రోడ్లు వేయాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** హైదరాబాద్‌కు కేవలం 60 కిలోమీటర్ల దూరంలో, విజయవాడ జాతీయ రహదారికి పెద్దకాపర్తి ద్వారా 6 కిలోమీటర్లు, వెలిమి నేడు ద్వారా 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిరిపురం గ్రామానికి ఇప్పటికీ బీటీ రోడ్లు లేకపోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద కాపర్తి నుండి సిరిపురం రహదారితోపాటు వెలిమి నేడు నుండి సిరిపురం ద్వారా ఇంద్రపాలనగరం వరకు రహదారులను బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయా లని ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వాలను, అధికారు లను, ప్రజాప్రతినిధుల ను కోరుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి కనిపించలేదని అన్నారు.



ఈ యొక్క కార్యక్రమంలో రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, తెలం గాణ టియన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నకిరే కంటి గణేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, పట్టణ శాఖ అధ్యక్షులు దిండిగల రాములు పాల్గొన్నారు.



## ఎస్‌పిఆర్ పాఠశాల అక్రమాలపై విద్యార్థి సంఘాల ఉమ్మడి ఫిర్యాదు

**ప్రజాపక్షం/దేవరకొండ;** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కొండమల్లేపల్లిలోని ఎస్‌పిఆర్( సర్వేపల్లి రాధాకృష్ణ) పాఠశాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి మరియు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు ప్రజా , విద్యార్థి సంఘాల నాయ కులు అందరూ కలిసి ఉమ్మడిగా ఫిర్యాదు ప్రతులు సమర్పించారు. రైట్ టూ ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నేతృత్వంలో టిఎస్ఎస్ఎఫ్, వైఎస్ఆర్ఎస్‌యూ, ఎస్‌హెచ్‌పిఎస్ తదితర ప్రజా, విద్యార్థి సంఘాల నాయకుల బృందంగా వెళ్లి పాఠశాల యాజమాన్యం సాగిస్తున్న తీవ్రమైన చట్టపరమైన ఉల్లంఘనలపై అధికారులకు స్పష్టమైన ఆధారాలతో వినతి పత్రాలు అందజేశారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయ కులు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బాబురానా యక్, జగన్‌నాయక్, సిరాజ్, రమేష్‌నాయక్, తదితరులు ఉన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించాలి

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ మెయిన్ రోడ్డు వెంట ఉన్న షాపులు ,ఇండ్ల యజమానులు ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా ఫుట్‌పాత్‌లపై అక్రమంగా నిర్మించుకున్న మెట్లు ,రేకుల షెడ్లు ,ర్యాంపులు ఇతర తాత్కాలిక లేక శాశ్వత అక్ర మాలను వెంటనే తొలగించాలని మున్సిపాలిటీ కమీషనర్ మల్లేశం ఇండ్ల షాపుల యజమానులను కోరారు. ప్రధాన రహదారి వెంట నిర్మాణం చేసిన ఫుట్‌పాత్‌లు పాదచారుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసినందున వాటిపై ఎటువంటి అక్రమణలు ఉండరాదని సూచించారు. షాపుల యజమానులు ,లేక ఇండ్ల యజమానులు ఎవరైన ఫుట్‌పాత్‌పై నిర్మాణం చేపట్టినేతే వెంటనే 7 రోజుల లోపు స్వచ్ఛందంగా తొలగించాలని అన్నారు. లేనిపక్షంలో మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమాలను తొలి గించి అందుకు అయ్యే ఖర్చును జరిమానాలను సంబంధిత యజ మానుల చే వసూలు చేయడం జరుగుతుందని అన్నారు.

## పేదల ఇంటి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలు నిలిపివేయాలి




**ప్రజాపక్షం/మర్రిగూడ:** తప్పుడు కేసులు నమోదు చేసి పేదలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి ఇంటి స్థలాలను ఆక్రమించే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ డిమాండ్ చేశారు.సోమవారం ఖుదాబక్షపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లా డారు.ఖుదాబక్షపల్లి గ్రామానికి చెందిన బీసీ వడ్డెర సామాజిక వర్గా నికి చెందిన కుటుంబానికి సుమారు 188 గజాల ఇంటి స్థలం ఉందని,ఆ స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకుని అక్కడ మహిళా సమాఖ్య భవనం నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.దీనిని ఇంటి స్థల యజమానులు అడ్డు కుని,తమ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని పలుమార్లు మండల అధికారులు,సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకుండా నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రయత్నించారని తెలి పారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు మహేం దర్,శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య,సీనియర్ నాయకులు ఎర్ర జాల మహేందర్,సహాయ కార్యదర్శి పొట్ట అశోక్,పొట్ట గిరి,వెంకన్న,హనుమంతు, శేఖర్,లింగం,బాధితులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని స్థానిక పోలీసుల ఆధ్వ ర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నిబం ధనలపై అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రత అవగా హన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసంద ర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిస రిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌లను ధరించాలని సూచించారు. యాదగిరిగుట్ట రూరల్ సిఐ శంకర్, ఏఎస్ఐలు ప్రకాష్, వేణుగోపాల్, కానిస్టేబుల్స్ జహంగీర్, శంకర్, వాహనదారులు పాల్గొన్నారు.



## గ్రామసభలే కీలకం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. తాగు నీటి సరఫరా, పారిశుద్ధ్యం, సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్వహణ సంక్షేమ పథకాల అమలు, మహిళా సంఘాల సాధికారతపై ప్రజల నుంచి అభిప్రాయాలు వినతులు స్వీకరించారు. సందర్భంగా సర్పంచ్ ముత్యాల అంజయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామసభలు అత్యంత కీలకమైన స్థానం ఉందన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి మమత, జిపిఓ బాలరాజు, ప్రధానోపాధ్యాయుడు, అంగన్వాడి టీచర్, మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ, వికలాంగుల భవనాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంతో అంగన్వాడి కేంద్రం, వికలాంగుల సంక్షేమ భవనాల నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ఉప్పల విజయ లక్ష్మి లింగస్వామి శంకుస్థాపన చేశారు. భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల పోషణ, విద్యాభివృద్ధికి అంగన్వాడి భవనం ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే వికలాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న భవనం వారి సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు సంక్షేమ సేవలకు కేంద్రంగా నిర్మిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, వార్డు సభ్యులు, సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి, బల్గూరి శివ, చింతల శైలజ, మహమ్మద్ అలీమా యూసుఫ్ ఖాన్, లలిత, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, ఏపీయం శ్రీదేవి పాల్గొన్నారు.

## పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీ ప్రొప్రైటర్ తడక రమేష్ పేదలకు వైద్య పరంగా చేసే సేవ అభినందనీయమని వీవర్ సర్వీస్ సెంటర్ స్టేట్ డైరెక్టర్ అరుణ్ కుమార్ ప్రశంసించారు. ఇటీవల నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి వైద్య పరీక్షల్లో దృష్టిలోపంతో బాధపడే వారికి పరీక్షలు నిర్వహించిన రోగులకు సోమవారం ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీవర్ సర్వీస్ సీఈవో తడక రమేష్, తడక రజిని, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, వెంకటరమణ, సిల్క్ సొసైటీ అధ్యక్షులు చింతకింది రమేష్, మాజీ కౌన్సిలర్ భోగభాగమతి విష్ణు, టిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు వలం దాస్ ప్రవీణ్, డైరెక్టర్లు గుండు రాజేశ్వరి పాల్గొన్నారు



## కాకతీయ యూనివర్సిటీ ఎంఏ తెలుగు పాఠ్యాంశంలో 'సూర' నవల

**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ జిల్లా కొండాపురం ఎం పీ యూపీఎస్ ప్రధానోపాధ్యాయులు, ప్రముఖ రచయిత భూతం ముత్యాలు రచించిన "సూర" దళిత నవల మరోసారి అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది.కాకతీయ విశ్వవిద్యాలయం 2026/27 విద్యా సంవత్సరానికి విడుదల చేసిన ఎం ఏ తెలుగు నాలుగో సెమిస్టర్ పాఠ్య ప్రణాళికలో ఈ నవలను పాఠ్యాంశంగా కొనసాగించడం పట్ల సాహితీ వర్గాలు,విద్యావేత్తలు,కవులు,రచయితలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.2004లో వెలువడిన "సూర" నవల 201314 విద్యా సంవత్సరం నుంచి కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు పీజీ విద్యార్థులకు పాఠ్యాంశంగా కొనసాగుతోంది.దశాబ్దానికి పైగా ఈ నవల విశ్వవిద్యాలయ పాఠ్యాంశంలో స్థానం నిలుపుకోవడం రచనలోని సామాజిక స్పృహ, సాహిత్య విలువలకు నిదర్శనంగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా భూతం ముత్యాలు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, నా సూర నవల 2013






/14 నుంచి విద్యార్థులకు పాఠ్యాంశంగా కొనసాగుతుండటం నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది.పదేళ్లకు పైగా నారచన పాఠ్య ప్రణాళికలో చోటు దక్కించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నారచనను ఆదరించిన కాకతీయ విశ్వవిద్యాలయ యాజమాన్యానికి,తెలంగాణ, సీమాంధ్ర ప్రాంతాల తెలుగు పాఠకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ముత్యాలు పేర్కొన్నారు.

## ప్రచార జాతాను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో నాగపురి నరసింహ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని, దేశంలో పెట్రోల్ డీజిల్ వంటగ్యాసు ధరలు విపరీతంగా పెంచి దాని వలన నిత్యవసర ధరలు అధికంగా పెరగడం వలన పేదలు మధ్యతరగతి కుటుంబాలకు కొనుక్కొని తినని పరిస్థితులు ఏర్పడ్డాయని, విద్య, ఆరోగ్యం ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నాయని వీటిని పేద ప్రజలకు ఉపయోగపడేటువంటి విధంగా అందుబాటులోకి తేవాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 6 నుంచి 14వరకు జరిగే జాతాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, మాజీ మండల కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ,నాయకులు బొట్టు భూమయ్య,దాసరి బాలయ్య,దొంకిని మల్లయ్య, సిల్వర్ స్వరూప, సిల్వేరు స్వరూప కసర బోయిన బక్కయ్య, ఆకుల బాలకృష్ణ నాగపురి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పాటతో... ఒక పూట కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని జ్యోతి బాపూలే భవనంలో ఆగస్టు 14న నిర్వహించనున్న పాటతో... ఒక పూట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బఖాల్‌వాడలో సోమవారం కార్యక్రమ పోస్టర్‌ను ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, అధ్యాపక బృందంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశభక్తి గీతాలతో పాటు సామాజిక చైతన్య గీతాలు, గీతాలాపన, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు మాడుగుల శ్రీనివాస్, నకిరేకంటి కిరణ్ కుమార్, దాసరాజు జయరాజు, బంటు వీటి, ఎర్రబెల్లి దుర్గయ్య రజక, నకిరేకంటి వేణు, సయ్యద్ బాలే షహీద్ తదితరులు పాల్గొన్నారు.

## శివగంగ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు విడుదల

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని పాతవెల్లటూరు వద్ద ఉన్న శివగంగ లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకం ద్వారా ఎట్టకేలకు సాగునీరు అధికారులు నీటిని విడుదల చేశారు. సోమవారం శివగంగ లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గుడిసె వెంకట్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్, వర్క్ కాంట్రాక్టర్ విజయ ఇంజనీరింగ్ ఏజెన్సీ ప్రాజెక్ట్ ఇంజనీర్ సతీష్ సమక్షంలో మోటార్లను స్టార్ట్ చేసి దిగువకు నీటిని వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపడం వల్లే ఈ పనులు వేగంగా పూర్తయ్యాయన్నారు. ఈ ఎత్తిపోతల పథకం పునఃప్రారంభం కావడంతో ఈ ప్రాంతంలోని 13వేల ఎకరాలకు నీటి కష్టాలు తీరాయని, కష్టకాలంలో తమకు సాగునీరు అందుతుండటంపై స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఈ పథకానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్ చోరీకి గురవడంతో మోటార్లు పనిచేయక, రైతులకు సాగునీరు అందక నిలిచిపోయింది. ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ల చొరవతో గత వారం రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు చేయడంతో నీటి విడుదలకు అంతరాయం తొలగింది.



## సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే బెదిరింపులా

### ఆర్డీవోకు బాధితుల ఫిర్యాదు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసినందుకు తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ నిడమనూరు మండలం వెణిగండ్ల గ్రామానికి చెందిన పలువురు బాధితులు మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.రమణారెడ్డికి సోమవారం ప్రజావాణిలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితులు ముదిగొండ్ల గోపాల్, ముదిగొండ్ల ఈశ్వర్, ముదిగొండ్ల కోటేష్, కట్టబోయిన గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. భూ సమస్యలకు సంబంధించిన సమాచారం కోసం గతంలో నిడమనూరు తహసీల్ కార్యాలయంలో పలుమార్లు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు సమర్పించారు. ఆ దరఖాస్తుల సమాచారాన్ని స్థానిక తహసీల్దార్ ప్రైవేటు వ్యక్తులకు చేరవేశారని ఆరోపించారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరిలో కొందరు ప్రైవేటు వ్యక్తులు ఫోన్ చేసి బెదిరించారని, అప్పట్లోనే అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, తమకు రక్షణ కల్పించాలని కోరారు. బాధితులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన



**ప్రజాపక్షం/భువనగిరి :** బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి గత ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చిన 444 మందికి ఏకకాలంలో ఇండ్లను వెంటనే మిగిలిపోయిన పనులను పూర్తి చేసి అప్పగించాలని మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కృషితో నిర్మించిన 444 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వ అధికారులైన కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో సమక్షంలో అర్హత గల లబ్ధిదారుల నుండి లాటరీ పద్ధతిలో ఇవ్వడం జరిగిందన్నారు. ఎంక్వయిరీ పేరిట ఎప్పుడో 10 సంవత్సరాల క్రితం ప్లాటు కొనుక్కొని అమ్మివేసినా కూడా దానిని సాకుగా చూపిస్తున్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కెజిబివిలో బాలల హక్కుల పరిరక్షణకు అవగాహన

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాల/కళాశాల యందు బాలల సంక్షేమ కమిటీ సిడబ్ల్యుసి, స్కోప్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతినిధి కానుగంటి శ్రీశైలం, స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, బాలల హక్కులు పరిరక్షణ, 1098,100, 108, 112 టోల్ ఫ్రీ నెంబర్లు గురించి బాలికలకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బాడ్ టచ్, మానసిక, శారీరక వేధింపులు ఎదురైనప్పుడు విద్యార్థినీలు అనుసరించాల్సిన పద్ధతులు, మెలకువలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ఎస్ఓ పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిడబ్ల్యుసి ప్రతినిధులు శ్వేత, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయబృందం, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్లేట్లు ,గ్లాసులు నోటు పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ క్యాస్ట్ వసతి గృహంలోని విద్యార్థినులకు సోమవారం 9వ వార్డు కౌన్సిలర్ జింకల లావణ్య యాదగిరి ప్లేట్లు గ్లాసులు బౌల్స్ నోటు పుస్తకాలు పంపిణీ చేసి విద్యార్థులు చదువులో బాగా రాణించి జీవితంలో మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అరుదైన స్పైనో సెరెబెల్లార్ అటాక్సియా వ్యాధితో గత ఐదు సంవత్సరాల నుండి బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన గందె సంపత్‌కు సోమవారం కేఎంపి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ. 40వేలను సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సంపత్ గురునానక్ ఇంజనీరింగ్ కాలేజిలో బిటెక్ చదివాడు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు వింజమూరి చంద్రమౌళి, ఏరుకొండ రాము, కూర భానుచందర్, మంజుల, నాగార్జున, శివకుమార్, లతిఫ్, రవికుమార్, లచ్చిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైతు సంఘం అధ్యక్షుడిగా దయాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. రైతు సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా తనను ఏకేగ్రంగా ఎన్నుకోవడం జరిగిందనీ, నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీకి నా బాధ్యతగా జిల్లా రైతు సంఘం బలోపేతం చేయడానికి సహాయ శక్తి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జక్క దయాకర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/కోదాడ:** కుమ్మరి సంఘ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన చలిగంటి రామారావు సమాజ సేవలో భాగస్వాములు కావాలని జెడిపి హెచ్‌ఎస్ కోదాడ వాకర్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మనస్సునవ్యక్తి రామారావు అని కొనియాడారు. తన సామాజిక వర్గంతో పాటు అన్ని వర్గాల శ్రేయస్సు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు బద్దం భద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌కె నయీం పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల వితరణ

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని మాచారం గ్రామానికి చెందిన చిత్రం శివ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సోమవారం రూ.6వేల విలువైన స్టీల్ ప్లేట్లను అతని తల్లిదండ్రులు మంగమ్మ ముత్తయ్యలు పంపిణీ చేశారు. అలాగే కేక్‌ను కట్ చేసి, మిఠాయిలను పంచడంతోపాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యర్కచర్ల మానస శ్రీనివాస్‌తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఈనెల 10 వరకు ఓటర్ల జాబితా పరిశీలన

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్) గడువు ఈ నెల 10వ తేదీ వరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేసినందున బిఎల్‌ఓలు ఇండ్ల సర్వే పూర్తి చేసి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణను ఆగష్టు 10 నాటికి వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్పష్టం చేశారు. సోమవారం ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తహశీల్దార్లతో సూర్యాపేట ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో అబ్సెంటీ, షిఫ్టెడ్, డెత్ లిస్టులోని ప్రతీ పేరును క్షేత్రస్థాయిలో పర్సన్‌టుపర్సన్ కన్ఫర్మ్ చేసుకోవాలని ఆదేశించారు. ఆన్‌లైన్ డిజిటలైజేషన్‌లో తప్పులు దొర్లితే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తహశీల్దార్లు, ఆర్‌డిఓలు వెంటనే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్వపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరూ ఫీల్డ్‌లోకి వెళ్లి కనీసం 25 నుంచి 30 ఫారాలను స్వయంగా రాండమ్‌గా తనిఖీ చేయాలని నిర్దేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌ఓ ప్రేమ్‌రాజ్, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ఆర్‌డిఓలు వేణుమాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఎన్నికల విభాగం నుండి రాజేందర్ రెడ్డి, భరత్, రణధీర్ పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దేవిరెడ్డి లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామానికి చెందిన దేవిరెడ్డి లక్ష్మారెడ్డిని నియమించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (టిపిసిసి) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రతిపాదన మేరకు ఈ నియామకం జరిగినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య విడుదల చేసిన నియామక పత్రంలో పేర్కొన్నారు. దేవిరెడ్డి లక్ష్మారెడ్డి తన నియామక పత్రాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా స్వీకరించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతోపాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకత్వం సూచించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటి వెల్లడించింది. ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ అధిష్టానానికి, టిపిసిసి అధ్యక్షుడు



మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానన్నారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు.

## డ్రూ గోల్డ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజలు డ్రూ గోల్డ్ సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రూ గోల్డ్ రిసైక్లింగ్ 20వ బ్రాంచ్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల మన్ననలు పొందిన సంస్థలే అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. అనంతరం డ్రూ గోల్డ్ ఏవిపి (ఆపరేషన్స్) శివకుమారి మాట్లాడుతూ పాత బంగారం, వినియోగంలో లేని బంగారం, బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల్లో తాకట్టులో ఉన్న బంగారాన్ని సులభంగా నగదుగా మార్చుకునే అవకాశాన్ని డ్రూ గోల్డ్ కల్పిస్తోందన్నారు. వినియోగదారుల సమక్షంలోనే బంగారాన్ని పరీక్షించి, కరిగించి, తూకం వేసి, అత్యాధునిక సాంకేతికతతో స్వచ్ఛతను నిర్ధారించి మార్కెట్‌లో ఉత్తమ ధర చెల్లిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా



తొలి మూడు రోజుల పాటు సాధారణంగా ఉండే 3 శాతం సేవా రుసుముకు బదులుగా కేవలం 1.5 శాతం ప్రత్యేక సేవా రుసుముతో సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 30వేల మందికి పైగా వినియోగదారులకు సేవలందించిన డ్రూ గోల్డ్, 2027 మార్చి నాటికి మరో 15 కొత్త బ్రాంచీలను ప్రారంభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లోకి కూడా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్లస్టర్ మేనేజర్ శ్రీనాథ్, బ్రాంచ్ మేనేజర్ మహేష్, సిబ్బంది శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన భారీ ప్రమాదం

ఇసుక రవాణాతో గుంతలమయమైన రోడ్డు

సిసి రోడ్డు నిర్మించాలని గ్రామస్తుల వేడుకోలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఇనుప చువ్వల లోడుతో ప్రయాణిస్తున్న ట్రాలీ ఆటో బోల్తా పడి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెకు తగలడంతో భారీ ప్రమాదం తప్పిన సంఘటన సోమవారం జాజిరెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. జాజిరెడ్డిగూడెం గ్రామ నుంచి తుంగగూడెం గ్రామానికి ఇనుప చువ్వలను ట్రాలీ ఆటోలో తరలిస్తుండగా మార్గమధ్యంలో గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద బోల్తాపడింది. ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలకుండా దిమ్మెకు మాత్రమే తగలడంతో భారీ అగ్నిప్రమాదంతోపాటు ప్రాణాపాయం కూడా తప్పడంతో ప్రజలు, విద్యుత్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ దారి గుండా మన ఇసుక వాహనం పథకంలో భాగంగా జాజిరెడ్డిగూడెం, పేరబోయినగూడెం గ్రామా ల నుండి నిత్యం వందలాది ట్రాక్టర్లలో ఇసుక రవాణా జరగుతుండడంతో రోడ్డంతా గుంతలమయమై వాహనదారులు, వ్యవసాయదారులు ప్రమాదకరంగా ప్ర యాణం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.



**రోడ్డు మరమ్మత్తులను చేసి సిసి పోయాలి : రైతు గట్టిగొర్ల గణేష్**

రెండు మండలాల పరిధిలోని ఇసుక రీచ్‌ల నుంచి తుంగగూడెం, జాజిరెడ్డిగూడెం మీదుగా నిత్యం వందలాది ట్రాక్టర్లలో ఇసుక రవాణా జరగుతుండడంతో రోడ్డంతా గుంతలమయమై వాహనదారులు, వ్యవసాయదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగి, వ్యక్తులు గాయపడిన ఘటనలు చాలానే ఉన్నాయని తెలిపారు.



## సకాలంలో అనుమతులు ఇవ్వాలి

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం మినీ మీటింగ్ హాల్‌లో టీయస్ ఐ ఐపాస్ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఎండిఎ , పీసీబీ అధికారులు పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఐపిసిలో భాగంగా 7 మంది ఎస్.టి లబ్ధిదారులకు రాయితీ మరియు నాలుగు పరిశ్రమలకు సంబంధించి రా మెటీరియల్ మంజూరీకి ఆమోదించారు. 7 మంది ఎస్టీ లబ్ధిదారులకు దాదాపు 17.5 లక్షల రాయితీ మంజూరీ కమిటీ సభ్యులతో చర్చించి అమోదించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్, ట్రాన్స్పోర్ట్ అధికారి నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించాలని నిరసన



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని గుడిమల్కాపురం నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని కోర్టు ఉత్తర్వులను అధికారులు అమలు చేస్తూ ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేసి, ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి వెంకట్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పాలునేడి శ్రీనివాసరావు, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మధిర సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించకుండా అధికార పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులను కూడా వారు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తల వెంకట్‌రెడ్డి, గుడిమల్కాపురం ఉపసర్పంచ్ మెడిశెట్టి నరసింహారావు, నాయకులు రామా ప్రభాకర్, మార్తల నాగిరెడ్డి, మైబెల్లి పాల్గొన్నారు.

## బాలయ్య అకాల మరణం ఉద్యమకారులకు తీరని లోటు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య ఆత్మ శాంతించాలని రామన్నపేట ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ మాట్లాడుతూ గంధమల్ల బాలయ్య అకాల మరణం చాలా బాధాకరమని 1969 తొలిదశ ఉద్యమంలో వలిగొండ మండల కేంద్రంనుంచి కీలకపాత్ర వహించినారు. ఈ కార్యక్రమంలో 1969 ఉద్యమకారుడు ఐలాపురం సోమయ్య, రామన్నపేట మండల అధ్యక్షుడు నోముల శంకర్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇమామ్, మండల నాయకులు వంగాల యాదయ్య పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం ఉద్యమం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** హక్కుల సాధన కోసం ఎంఆర్‌పిఎస్ నాయకులు ఐక్యంగా ఉద్యమించాలని ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జులు కొంపెల్లి ఆంజనేయులు, కొత్తపల్లి అంజయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం అధ్యక్షులు కొండేటి గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగలు ఐక్యతకు, హక్కుల పోరాటానికి ప్రతీకగా ప్రతి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ దిమ్మెలను నిర్మించాలన్నారు. గ్రామ స్థాయిలో కమిటిలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు గుగ్గిళ్ళ శ్యాంసన్, నాయకులు కొండమీది గోపి, కత్తి రవీందర్, మామిడి వెంకటేశ్వర్లు, నెమ్మాది సతీష్, చిత్రం వెంకన్న పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మించాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : చౌటుప్పల్ మునిసిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్డు నిర్మించాలని స్కూల్ విద్యార్థులు సోమవారం స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు.విద్యార్థులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నాలో కూర్చున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండుసార్లు పరిశీలించి జాతీయ రహదారి నుండి పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చిన కూడా నేటికి రోడ్డు నిర్మాణం కాలేదని అన్నారు.వర్షకాలం కావడంతో రోడ్డుపై ఎర్పడిన గుంతల్లో నీరు నిలువడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్ళేందకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే సిసి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకలు వరుణ్‌తేజ్,మల్లేష్,అరవింద్,సతీష్ తదితరులు పాల్గోన్నారు.

## ఎస్ఐకి సన్మానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి పిఎస్‌కు నూతనంగా బదిలీపై విధుల్లో చేరిన ఎస్సై జగన్‌ను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ, దంతూరు మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, యువ నాయకులు సీత శ్రవణ్, రామలింగంపల్లి సర్పంచ్ పాల్గొన్నారు.

## ఎఐవైఎఫ్ మండల కమిటీ ఎన్నిక





**ప్రజాపక్షం/చౌటుప్పల్** : అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) చౌటుప్పల్ మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్ ప్రకటించారు.మండల అధ్యక్షులుగా గుండెబోయిన భాస్కర్,ప్రధాన కార్యదర్శిగా బరిగెల వేణు,సహాయకార్యదర్శిగా ఉడుత రాజు,ఉపాధ్యక్షులుగా బద్దుల సాయితేజ,కోశాధికారిగా నీళ్ళ రాములను ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శిలు మాట్లాడుతూ మండలంలో యువత ఎదుర్కోంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తామ ని తెలిపారు.మండల వ్యాప్తంగా గ్రామాల్లో యువజన సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

## మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని చోక్లతండ గ్రామ పంచాయతీలో మహిళా సమైక్య భవనానికి సర్పంచ్ భూక్య రాజారామ్ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, ఉప సర్పంచ్, భూక్య కిషన్, వార్డ్ సభ్యులు భూక్య సునీత, భూక్య స్వాతి, భూక్య రాజశేఖర్, సబావత్ సునీత, భూక్య చందర్, డైరెక్టర్లు జాగిల్లపురం సతీష్, బానోత్ వినోద్ నాయక్, పంచాయతి కార్యదర్శి కొండయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి అక్రమణపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని గణపవరం రోడ్డులో ఆర్అండ్‌బి రహదారి వెంట మునగాల గ్రామ రెవిన్యూ శివారు నందు సర్వేనెంబర్ 490, 91లో 35 గుంటల విస్తీర్ణంలో ఉన్న లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని మునగాల గ్రామానికి చెందిన పాలబిందెల నాగయ్య కుటుంబం అడ్డదారుల్లో అక్రమించడాన్ని చట్టపరంగా అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ మునగాల అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎంతో విలువైన ప్రభుత్వ సంపదను ప్రభుత్వ అవసరాలకు, ప్రజా అవసరాలకు ఉపయోగించుకోకుండా కావాలని కొంతమంది తమ స్వార్థం కోసం అక్రమించడానికి నిరసిస్తూ నాడు మునగాల గ్రామానికి చెందిన కాసర్ల రంగన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆనాటి నుండి నేటి వరకు ఈ భూమిని స్వాదీనం చేసుకుని ప్రజా అవసరాలకు ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాలను నిర్మాణం చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం జరిగిన సంఘటనపై క్షేత్రస్థాయిలో న్యాయ విచారణ నిర్వహించాలని, తద్వారా వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చి విలువైన ప్రజా సంపదను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసర్ల రంగన్న, గడ్డం వెంకన్న, కాసర్ల బోస్, జంగిలి గోపి, సిహెచ్ సీతరాం, రాయల సతీష్ పాల్గొన్నారు.

## న్యాయవాది మల్లయ్య హత్యపై నిరసన....



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆర్ఎంపీ వైద్యుడిగా, న్యాయవాదిగా సేవలందిస్తున్న మల్లయ్య హత్య ఘటనను నిరసిస్తూ మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన బార్ అసోసియేషన్ హాల్‌లో అత్యవసర జనరల్ బాడీ సమావేశం నిర్వహించి మల్లయ్య హత్యను ఖండించారు. హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలో న్యాయవాదులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈసరం కరుణాకర్, ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శి రాయారపు భాస్కర్, కోశాధికారి రెడ్డిపల్లి సైదులు, మహిళా ప్రతినిధులు బి. జ్యోతి, గంగాభవాని, ఆస్మా, పర్వీన్, స్వరాజ్యం, స్వర్ణలత, పవన్ కుమార్, కర్ణం లింగయ్య, కళ్యాణ్ బాబు, మంద సైదులు, వీరేంద్రనాయుడు, లింగంపల్లి అంజయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఎండి.ఇబ్రహీం, జూనియర్ మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని అజలాపురం అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా గర్భిణీలు,బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి,పుట్టిన శిశువుకు తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.శిశువును సరైన స్థితిలో ఉంచి తల్లిపాలు ఎలా పట్టించాలి, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల్సిన అవసరం,అనంతరం పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలపై అంగన్వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శోభారాణి,కార్యకర్త జయమ్మ,ఆశా కార్యకర్త వెంకటమ్మ,గర్భిణీలు,బాలింతలు,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన ఆందోళ్ మైసమ్మ బోనాల మహోత్సవం



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆందోళ్ మైసమ్మ 21వ బోనాల మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆగస్టు1న ప్రారంభమైన ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగాయి.చివరి రోజు సోమవారం ముగింపులో భాగంగా గణపతి పూజ,పూర్ణాహుతి,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.మూడు రోజుల పాటు కోనసాగిన ఉత్సవాల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల ప్రజలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని తమ భక్తిని చాటుకున్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు మాట్లాడుతూ గ్రామసులు,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కంచర్ల అశ్విన్‌రెడ్డి,ఈఓ అలుగుబెల్లి సత్తిరెడ్డి,రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ దేప శ్యాంసుందర్,ధర్మకర్తలు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గోన్నారు.



## వన మహోత్సవ కార్యక్రమం..

**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాలను చదును చేయించి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా విబిజిరామ్‌జీ ఉపాధి కూలీలతో మొక్కలు నాటించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, వినూత్న ఆలోచనలతో గ్రామ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా గ్రామాన్ని జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. ఆకర్షణీయంగా తాజ్ పూర్ డంపింగ్ యార్డు మరమ్మతులు డంపింగ్ యార్డ్ వద్ద భద్రత ఫెన్సింగ్ డోర్లు, టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఇంటింటా సేకరించినటువంటి తడి చెత్త పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక హానికర చెత్త నాలుగు రకాలుగా విభజించినటువంటి చెత్తను గ్రామంలోని డంపింగ్ యార్డ్‌కు పంపించడం జరుగుతుందన్నారు.

## జిఎంపిఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో ఆగస్టు22 నుండి 24వ తేది వరకు జరిగే జిఎంపిఎస్ 4వ రాష్ట మహాసభలను జయప్రదం చేయాలని జిఎంపిఎస్ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.చౌటుప్పల్ మునిసిపల్ కేంద్రం చౌటుప్పల్ ప్రాంతీయ సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎంపిఎస్ గత 30 సంవత్సరాలుగా గోర్రెలకాపరుల సమస్యలపై,వారి హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా గోర్రెలకాపరులు ఎదుర్కోంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలను మహాసభలో రూపోందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ,మండల కార్యదర్శి కొండె శ్రీశైలం, నాయకులు నారి వెంకటేశం,బాలరాజు,మల్లేషం, యాదయ్య, గాజుల అంజయ్య, లక్ష్మ య్య,రమేష్,జంగయ్య పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ దుస్తులు అందజేత

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : మండలంలోని సోలిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్పోరట్స్ యూనిఫామ్ కొరకు మాజీ ఎంపీటీసీ మాందాల రామస్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ప్రసన్నకి హార్దిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోచం రెడ్డి, వార్డు మెంబర్లు మహేష్ యాదవ్, మమత, మచ్చ మల్లేష్ ఫౌండేషన్ చైర్మన్ అరవింద్ గౌడ్, ఉపేందర్ యాదవ్,శ్రీధర్ గౌడ్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ పోషణ

**ప్రజాపక్షం/నకిరేకల్** : తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషణతో పాటు వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయని ఆర్డీఓ అశోక్‌రెడ్డి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం, రెండేళ్ల వయస్సు వరకు వాటిని కొనసాగించేలా ప్రతి తల్లికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఎన్.చంద్రకళ,నకిరేకల్ సీడీపీఓ ఆసరా అంజూమ్‌తో పాటు డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడే

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి**; అందరి ఆరాధ్య భగవానుడు శ్రీ కృష్ణ భగవానుడే అని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటి అధ్యక్షుడు పడిగిమర్రి వెంకటేశం అన్నారు. పిఏ పల్లి మండల పరిధిలోని నీలంనగర్, సూరేపల్లి గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీతను ఆయన కమిటి సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు వింజమూరి చంద్రమౌళి, రంగారెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.